25 ఏళ్ల అంకిత సేవలకు ఘన వీడ్కోలు

నేడు పదవీ విరమణ పొందనున్న లగ్గాని బాలరాజ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా । ప్రజాపాలన ప్రతినిధి ।జూన్ 29:విద్యుత్ శాఖలో లైన్‌మన్‌గా 25 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన శ్రీ లగ్గాని బాలరాజ్ గౌడ్ గారు జూన్ 30, 2026న సూపర్ అన్యుయేషన్ కారణంగా పదవీ విరమణ పొందనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, స్నేహితులు, బంధుమిత్రులు, గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు. ఉద్యోగ జీవితమంతా మాటూరు, పర్వూరు, మోటకొండూరు, సాయిగూడెం, అమ్మనబోలు గ్రామాల పరిధిలో విద్యుత్ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తూ, విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో అందరి మన్ననలు పొందారు. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా ప్రజలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అహర్నిశలు శ్రమించి తన సేవలను అంకితం చేశారు. శ్రీ లగ్గాని బాలరాజ్ గౌడ్ గారు శ్రీ మల్లయ్య గారు, శ్రీమతి లింగమ్మ గార్ల కుమారులు. ఆయన కుటుంబంలో పెద్ద కుమారుడు అజయ్, కోడలు సౌమ్య, మనవళ్లు అజేత్, యువిన్ ఉన్నారు. చిన్న కుమారుడు అత్యుచ్యుత్, కోడలు అనూష, మనవడు వాయు, మనవరాలు వాగ్మీతో ఆనందకరమైన కుటుంబ జీవితాన్ని గడుపుతున్నారు. 25 ఏళ్ల నిరంతర ప్రజాసేవ అనంతరం పదవీ విరమణ పొందుతున్న శ్రీ లగ్గాని బాలరాజ్ గౌడ్ గారికి తాల్క కుటుంబ సభ్యులు మాటూరు గ్రామంలో సేవలు అందించినారని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు విద్యుత్ శాఖ అధికారులు, సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం, కుటుంబ సౌఖ్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు

ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపిన పైతర మీనాక్షి సాయికుమార్

। మునివల్ల మండలం । ప్రజాపాలన ప్రతినిధి ।జూన్ 29:ఏరువాక పౌర్ణమి సందర్భంగా సంగారెడ్డి జిల్లా మరియు మునిపల్లి మండల రైతులకు మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ కూడా రైతాంగానికి శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏరువాక పౌర్ణమి రైతు జీవితంలో ఎంతో పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. నాగలి గీతల్లో దాగి ఉన్న కలలు, విత్తనాలతో వికసించే ఆశలు నేడు భూమాత ఒడిలో చేరే శుభసందర్భమని తెలిపారు. రైతు చెమట చుక్కలు ముత్యాలుగా మారి సమాజానికి అన్నం అందించే మహత్తర ప్రయాణానికి ఇదే శ్రీకారం అని పేర్కొన్నారు. భూదేవి, ఇంద్రుని కరుణాకటాక్షాలతో రైతుల పొలాలు బంగారు పంటలతో కళకళలాడాలని, ప్రతి రైతు కుటుంబం సుఖసంతోషాలు, ఐశ్వర్యం, నిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అన్నదాతల కష్టం దేశ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, రైతు సంక్షేమమే సమాజ సంక్షేమమని అన్నారు. ఈ ఏరువాక పౌర్ణమి రైతులందరికీ సమృద్ధి, సుభిక్షం, విజయాలను అందించాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

సుమారు 50 మంది రైతులు రైతు భరోసా వివరాల అప్‌డేషన్‌కు వెంటనే పత్రాలు సమర్పించాలి

ఆలేరు నియోజకవర్గం । ప్రజాపాలన ప్రతినిధి ।జూన్ 29:యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూరు గ్రామానికి చెందిన సుమారు 50 మంది రైతుల రైతు భరోసా వివరాల అప్‌డేషన్ పెండింగ్‌లో ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. సంబంధిత రైతులు అలస్యం చేయకుండా వెంటనే అవసరమైన పత్రాలను సమర్పించాలని అధికారులు కోరారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం సకాలంలో అందేందుకు రైతుల వివరాల నవీకరణ తప్పనిసరి అని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో జాబితాలో ఉన్న రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించి అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. సమర్పించాల్సిన పత్రాలు: భూమి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంకు ఖాతా పాస్‌బుక్ లేదా బ్యాంకు ఖాతా వివరాల జిరాక్స్ పత్రాలు సమర్పించడంలో నిర్లక్ష్యం వహించకుండా రైతులు వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామ ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు ఈ సమాచారాన్ని సంబంధిత రైతులకు చేరవేసి రైతు భరోసా వివరాల అప్‌డేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయించేందుకు సహకరించాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు, మోటకొండూరు మండలం.

మధిరలో అజ్ఞాత వ్యక్తి మృతి ఆచూకీ కోసం పోలీసుల విన్నపం

మధిర జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి : మధిర టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న రాత్రి ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి...?తేదీ: 28 జూన్ 2026, రాత్రి సమయంలో మధిరలోని రిలయన్స్ మార్ట్ సమీపాన.. అజ్ఞాత వ్యక్తి ఒకరు స్పృహ కోల్పోయి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు, వెంటనే 108 ఎమర్జెన్సీ సర్వీసులకు సమాచారం అందించారు.?వెంటనే స్పందించిన 108 సిబ్బంది, ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ సదరు వ్యక్తి మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రస్తుతం మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదిలో భద్రపరచడం జరిగింది. మృతి చెందిన వ్యక్తికి సంబంధించిన వివరాలు పేరు, ఊరు లేదా కుటుంబ సభ్యుల వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే, వెంటనే మధిర టౌన్ పోలీసులను సంప్రదించి, వారిని గుర్తించడంలో సహకరించవలసిందిగా కోరుచున్నాము. సంప్రదించాల్సిన నంబర్లు ఎస్ హెచ్ ఓ స్టేషన్ హౌస్ ఆఫీసర్): 8712659159పోలీస్ స్టేషన్ ల్యాండ్‌లైన్: 8712659160

మహిళలకు వరంగా ఇందిరమ్మ చీరలు

రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దమీట వేస్తోందని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ హిల్స్‌లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేనేత కార్మికులు తయారు చేసిన నాణ్యమైన ఇందిరమ్మ చీరలను మహిళలకు అందజేస్తున్నామని తెలిపారు. అర్హులైన మహిళలంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి భక్తుల వినతి

సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం

మధిర జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలో వేంచేసి ఉన్న రామాలయం పునర్నిర్మాణం అభివృద్ధి పనులకు సంబంధించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. సోమవారం ఆయన సతీమణి నందిని విక్రమార్కతో కలిసి రామాలయాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికింది. ఆలయ అర్చకులు జనార్దన చార్యులు పలువురు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు భక్తులు వర్తక వ్యాపార వర్గాల ప్రముఖులు ఆయనను కలిసి వినతి పత్రాలను అందజేశారు. ప్రాచీన మహిమాన్వితి ఆలయంగా ఉన్న సీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధికి సంబంధించి ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయానికి ఉన్న భూమి ఆలయం లో చేపట్టవలసిన అభివృద్ధి పనులు ఇతర అంశాలకు సంబంధించి వైభవనన ఆగమన శాస్త్ర నియమాలను అనుసరించి తదనగుణంగా అవసరమైన రీతిలో నిధుల మంజూరుకు కృషి చేయనున్నట్లు ఆయన పరోక్షంగా వెల్లడించారు. కాగా ఆలయానికి అనుకొని ఉన్న కళ్యాణ మండపం పరిసర ప్రాంతంలోని ఖాళీ భూమి కి చెందిన వర్తక వ్యాపార వర్గాల ప్రముఖులు ఈ భూమిని ఆలయానికి దానంగా ఇవ్వడం లేదా ప్రత్యామ్నాయంగా సేకరించడం ద్వారానే రామాలయ అభివృద్ధి ముడిపడి ఉన్నదని స్థానిక అర్చకులు ముఖ్య నాయకులు పేర్కొనడం గమనార్హం. పట్టణంలో ఉన్న ప్రాచీన ముఖ్య ఆలయాలలో రామాలయం తో పాటు శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయ అభివృద్ధికి కూడా డిప్యూటీ సీఎం గతంలోనే హామీ ఇచ్చి ఉన్న నేపథ్యంలో మరో మారు ఈ విషయాన్ని మృత్యుంజయ స్వామి ఆలయ మాజీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు ఆయన దృష్టికి తీసుకురాగా, ఈ అంశాలు తన దృష్టిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం సానుకూలతను వ్యక్తం చేశారు. కాగా త్వరలోనే ఆలయాల అభివృద్ధికి సంబంధించి ఆగమన శాస్త్ర పండితుల సలహాలను ప్రతిపాదనలను తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఆలయ ఉద్యోగుల జీతాలపై తక్షణ

మడుపల్లి విద్యార్థులకు రిక్రియేషన్ క్లబ్ వారిచే నగదు బహుకరణ

మధిర జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి రిక్రియేషన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు 80 వేల రూపాయలు నగదు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ శ్రీ జెడ్పిఎస్ఎస్ స్కూల్ విద్యార్థినులు త్రియల్ ఐటీ బాసరలో చేరిన కనక పూడి మాన్విత కి 3,000 వేల రూపాయలు తల్లపురెడ్డి శ్రీలక్ష్మికి 3,000 వేల రూపాయలు అందజేశారు. అంతేకాకుండా ఎస్ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ తరగతులలో ఫస్ట్ మరియు సెకండ్ ర్యాంకులు పొందిన విద్యార్థులకు మధిర, ఎర్రుపాలెం మండలాల విద్యార్థులకు వేరువేరుగా నగదు బహుమతులు అందజేశారు. మండల ప్రథమ మరియు ద్వితీయ ర్యాంకర్లకు 10,000 , 5,000 లు మరియు ఐఐఐటి విద్యార్థులకు రు.3,000 చొప్పున మొత్తంగా 80 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు చావా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు ముప్ప కోటేశ్వరరావు, రాయపాటి శ్యామ్, బగదపాటి పుల్లారావు, గడ్డం రమేష్, కొంక నారాయణ, చల్లా సత్యనారాయణ, సూరిబాబు రెడ్డి, మర్లపాడు ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.భీమరాజు, ఉపాధ్యాయులు భూసా కోటేశ్వరరావు, కొలగాని శ్రీనివాసరావు, యరమల కోటారెడ్డి, అకుల అరుణశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు . నగదు బహుమతులు అందజేసిన మధిర రిక్రియేషన్ క్లబ్, మధిర వారికి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయం విరమించుకోవాలి

మంచిర్యాల, జూన్ 29, ప్రజాపాలన : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల

మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ విద్యను ప్రోత్సహించే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 23 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత ప్రవేశాలు కల్పించాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, వెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పి. సికిందర్, పట్టణ నాయకుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

మర్ల మైసమ్మ ఆలయ అభివృద్ధికి గుడి మధుసూదన్ రెడ్డి రూ 60 వేలువిరాళం

ఉప్పల్, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి)చిలుకానగర్‌లోని మర్ల మైసమ్మ ఆలయ అభివృద్ధికి స్థానిక టీఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్

రెడ్డి రూ.60 వేల విరాళాన్ని అందించారు. ఆలయ గర్భగుడి ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం దేవంచెర్ల బండలు వేయించే పనుల కోసం ఈ నిధులను కేటాయించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బందారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గుడి మధుసూదన్ రెడ్డి అందించిన రూ.60 వేల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి గుడి మధుసూదన్ రెడ్డి చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బందారి లక్ష్మారెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉప్పల్ జోనల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భేటీ

ఉప్పల్, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి)ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారంపై ఉప్పల్ ఎమ్మెల్యే బందారి లక్ష్మారెడ్డి జోనల్ కమిషనర్ రాధిక గుప్తాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, వర్షాకాల పారిశుద్ధ్య చర్యలు, రోడ్ల మరమ్మతులు, ప్రజల నుంచి వచ్చిన వినతులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.(ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు.

ఘనంగా శ్రీ బంగారు మైసమ్మ ఆలయ 19వ వార్షికోత్సవ వేడుకలు

ఉప్పల్, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) రామంతాపూర్ ఆర్టీసీ కాలనీలోని శ్రీ బంగారు మైసమ్మ ఆలయ 19వ వార్షికోత్సవాన్ని ఆర్టీసీ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పసుల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బందారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే అకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పసుల ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులు ఎ సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పి దయాకర్ రెడ్డి, కోశాధికారి ఈ చంద్రశేఖర్, ఆలయ నిర్వాహకులు ఎస్ జ్ఞానేశ్వర్, టీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, డాక్టర్ బీ వి చారి, సూరం శంకర్, చాంద్ పాషా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.